## క్లుప్తంగా

### పోషకాహారంతో ఆరోగ్యం



పోషణమాసంలో పాల్గొన్న జిల్లా అధికారులు

సంగారెడ్డి టౌన్: ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని లలితకుమారి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పసల్వాది గ్రామంలో జాతీయ పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా అన్నప్రాసన, శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. సీడీపీఓ చంద్రకళ, సూపరింటెండెంట్ రజిత, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సౌమ్య, అంగన్వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

### సింగూరుకు వరద ఉధృతి



గేట్ల నుంచి నీటి పరవళ్లు

పుల్‌కల్(అందోల్): సింగూరు ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో 9 క్రస్టుగేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ఎగువన మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు మంజీరా నది ద్వారా డ్యాంలోకి చేరుతున్నాయి. ప్రాజెక్టులోకి 80 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే నీటిని 9 క్రస్టుగేట్ల ద్వారా దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం డ్యాంలో 17 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వరద ఉధృతి పెరుగుతుండటంతో పర్యాటకులు సందడి చేస్తున్నారు.

### అక్రమ నిర్మాణాల కూల్చివేత



అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న అధికారులు

జిన్నారం(పటాన్‌చెరు): గడ్డపోతారం పట్టణ పరిధిలోని అలీనగర్ సర్వేనంబర్ 27 తెలంగాణ కాలనీలో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ యంత్రాంగం చర్యలకు దిగింది. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదులపై తహసీల్దార్ దేవదాస్ ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాశ్ నారాయణ గురువారం కూల్చివేతలు చేపట్టారు. అక్రమంగా నిర్మించిన బేస్మెంట్లను తొలగించారు. ప్రభుత్వ భూముల్లో అక్రమణ నిర్మాణలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

### కాలుష్య కంపెనీ వద్దు



బూచినెల్లి పరిధిలో కంపెనీ నిర్మాణ పనులు

జహీరాబాద్ టౌన్: కాలుష్యాన్ని వెదజల్లే కంపెనీ మాకు వద్దని, పనులు ఆపేయాలని మండలంలోని బూచినెల్లి గ్రామస్తులు పరిశ్రమల శాఖ మేనేజర్‌ను కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామ సమీపంలో కాలుష్యాన్ని కలిగించే కంపెనీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. కంపెనీ ఏర్పాటు వల్ల పంట పొలాలు నాశనం అవుతాయని, భూగర్భజలాలు కలుషిత, ప్రజల అనారోగ్యం పాలవుతున్నారని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి కంపెనీ పనులు నిలుపుదల చేయాలన్నారు. లేని యెడల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ




చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

సదాశివపేట(సంగారెడ్డి): సీఎం సహాయనిధిని ప్రజలు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం పట్టణ మండలంలోని 21మంది లబ్ధిదారులకు రూ 5,08000ల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఆస్పత్రుల పాలైన వారికి సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు నాగేశ్, కుమార్, బక్కన్న, నారేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



న్యాల్‌కల్(జహీరాబాద్): కాత్యాయిని దేవిగా అమ్మవారు



సంగారెడ్డి టౌన్: వాసవీ మాతా ఆలయంలో..



కల్హేర్: బల్కంచెల్క తండాలో..



వట్‌పల్లి(అందోల్): లలిత త్రిపుర సుందరీదేవిగా ..

## జగజ్జనని నమస్తుతే..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా నాల్గొవ రోజు అమ్మవారిని కాత్యాయినిగా అలకరించారు. ఆయా మండపాల వద్ద మహిళలు సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.



రాచన్నపేటలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



సంగారెడ్డి పట్టణంలో..



జిన్నారం (పటాన్‌చెరు): కామేశ్వరి దేవి అలంకరణలో భద్రకాళి మాత



నారాయణఖేడ్: అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



ఝరాసంగం: బాలత్రిపుర సుందరిగా ..

## విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

**పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్**



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

సంగారెడ్డి ఎడ్యుకేషన్: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా వదిలేసిందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. గురువారం సంగారెడ్డిలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్వయంగా చెప్పినప్పటికీ నేటి వరకు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను చెప్పుకోవడానికి విద్యాశాఖ మంత్రిని నియమించకుండా నియంతపాలన కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు నాగరాజు, మహేశ్, మధు, రాజేశ్వర్, శ్రీకాంత్, సురేశ్, గౌతమ్, కుమార్, సందీప్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: గుమ్మడిదల మండలం మంబాపూర్ పరిధిలోని ఎస్వీఎస్ రెఫకంప్ పరిశ్రమలో దినసరి కూలీగా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన అభిషేక్ (21), రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కార్మికుడికి తగిన న్యాయం చేయాలని కోరుతూ మృతుడి కుటుంబ సభ్యులు, ఉత్తరాది రాష్ట్రాల సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, పరిశ్రమ ప్రతినిధులతో చర్చించారు. నిబంధనలకు విరుద్ధంగా అసంఘటిత రంగ కార్మికులతో ప్రమాదకర విధులు అప్పగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన సూచన మేరకు.. మృతుడి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం, అంత్యక్రియలకు లక్ష రూపాయలు అందించేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గురువారం పరిశ్రమ ప్రతినిధులు, ఉత్తరాది సంక్షేమ సంఘం సభ్యుల సమక్షంలో మృతుడి కుటుంబీకులకు రూ.25 లక్షల నష్టపరిహారం చెక్కును అందజేశారు.

**క్రీడాకారులకు చేయూత**

పటాన్‌చెరు: ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలని.. క్రీడాకారుల అభివృద్ధికి అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండలంలోని కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల జరిగిన ఇండియా ఉషూ రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించారు. త్వరలో తమిళనాడులో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ పోటీల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే అండగా నిలిచారు. బుధవారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులను అభినందించి రూ.70 వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయురాలు విజేత కుమారిని అభినందించారు.

## ‘బస్తీ దర్శన్’లో సమస్యలు పరిష్కారం



కాలనీవాసులతో మాట్లాడుతున్న పుష్ప

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రపురం డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో గురువారం బస్తీదర్శన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ పుష్ప, విద్యుత్‌శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. కాలనీలో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లు ఉండడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. త్వరలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

### తొమ్మిది మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుపడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ కథనం ప్రకారం.. బుధవారం నిర్వహించిన తనిఖీల్లో 9 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని గురువారం సంగారెడ్డి కోర్టులో హాజరుపరచగా ఐదుగురికి ఒక్కొక్కరికి రూ. వెయ్యి చొప్పున, ముగ్గురికి రూ.1500, మరో వ్యక్తికి రూ.2 వేల చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ ఆడుతున్న నిర్మలారెడ్డి

సంగారెడ్డి జోన్: బతుకమ్మ సంబరాల్లో టీజీఐసీసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి హాజరై ఉద్యోగులతో కలిసి సందడి చేశారు. గురువారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరై ఆడిపాడారు.



డిపోలో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు

**ఆర్టీసీలో బతుకమ్మ వేడుకలు**

సంగారెడ్డి టౌన్ : సంగారెడ్డి ఆర్టీసీ డిపోలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిపో పరిధిలోని ఉద్యోగులు బతుకమ్మలను తయారు చేసి ఆడిపాడారు. కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్లు మంజూరు చేయాలి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): నూతన పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ లక్ష్మీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ నూతన పింఛన్లు మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం. మల్లేశ్, ఏషోబు, నాయకులు మొగులయ్య, బాలరాజు, కిషోర్, సుశీల, పుష్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### సోయాబిన్ పంట పరిశీలన



పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేతలు

జహీరాబాద్ టౌన్: మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన సోయాబిన్ పంటను డీడీఎస్–కేవీకే శాస్త్రవేత్తలు గురువారం పరిశీలించారు. నూనె గింజల పంటల ఉత్పత్తి పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మిషన్ ఆఫ్ ఎడిబుల్ అయిల్స్ పథకం కింద మండలంలోని ఆయా గ్రామాల రైతులకు 250 ఎకరాలకు సరిపడా డీఎస్‌బీ–34 రకం సోయాబిన్ విత్తనాలను ఇచ్చారు. రైతులు తమ పొలాల్లో వేసిన పంటను శాస్త్రవేత్తలు రమేష్, సాయి ప్రియాంక, స్నేహలతలు పరిశీలించారు. భారీ వర్షాల వల్ల పంట దెబ్బతినే అవకాశం ఉందని, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యల గురించి వివరించారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ స్వప్న**



హత్నూర: శ్రమదానంలో పాల్గొన్న స్వప్న



వట్‌పల్లి(అందోల్): పిచ్చిమొక్కలు తొలగిస్తున్న అధికారులు, మహిళలు

హత్నూర(సంగారెడ్డి): ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై బాధ్యతాయుతంగా శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ స్వప్న అన్నారు. గురువారం హత్నూర మండల పరిధి అన్ని గ్రామాల్లో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా అధికారులు, మహిళా సంఘాల సభ్యులు శ్రమదానంలో పాల్గొని నిర్వహించారు. ముళ్లపొదలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే నెల రెండో తేదీ వరకు ప్రతిరోజు అధికారులు, మహిళు ఒక గంట పాటు శ్రమదానంలో పాల్గొలని చెప్పారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ఐకేపీ సిబ్బంది పర్యవేక్షిస్తూ విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్, ఎంపీఈఓ యూసుఫ్, ఏపీఎం రాజశేఖర్, ఎంఈఓ వెంకట్ నరసింహగౌడ్ పాల్గొన్నారు.

**పరిసరాల పరిశుభ్రత ముఖ్యం**

న్యాల్‌కల్(జహీరాబాద్): ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రం న్యాల్‌కల్‌లో గురువారం ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీకాలనీల్లో అధికారులు, నాయకులు పర్యటించారు. కాలనీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు తొలగించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కార్య క్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి, కార్యదర్శి, ప్రజలు పాల్గొన్నారు.

**వట్‌పల్లిలో స్వచ్ఛతా హీ..**

వట్‌పల్లి(అందోల్): వట్‌పల్లిలో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి ఎంపీడీఓ అంజయ్య బతుకమ్మ కుంట వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు, వ్యర్థాలను తొలిగించారు. చెత్తను ఎక్కడంటే అక్కడ వేయకుండా ఆటోలకు అందించాలన్నారు.

**ముదిమాణిక్యంలో..**

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమం నిర్వహించారు. ముదిమాణిక్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల ఎదుట**

మునిపల్లి(అందోల్): మండల కేంద్రం ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హరినందన్‌రావు, ఉప తహసీల్దార్ ప్రదీప్, ఎంపీఓ అండాళ్లు పాల్గొన్నారు.

**బాచేపల్లిలో స్వచ్ఛతా హీ**

నారాయణఖేడ్: నిజాంపేట్ మండలంలోని బాచేపల్లిలో గురువారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి అనిల్ కుమార్, ఎంపీడీఓ సంగ్రాంలు గ్రామంలో పరిశుభ్రత పనులు చేపట్టారు.

**పట్టణ స్వచ్ఛతకు కృషి చేద్దాం**

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం, బొల్లారం మున్సిపాలిటీల పరిధిలో అధికారులు, సిబ్బంది గురువారం ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమం చేపట్టారు. బొల్లారం కమిషనర్ కిషన్ ఆధ్వర్యంలో సిబ్బంది పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బతుకమ్మ ఘాటు వద్ద చెత్తాచెదారాన్ని శుభ్రం చేసి తొలగించారు.

**ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో..**

నారాయణఖేడ్: ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని తహసీల్ గ్రౌండ్‌లో గురువారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛతాతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా 'ఏక్ దిన్.. ఏక్ గంట..ఏక్ సాత్' పేరిట వాకర్స్, యువజన సంఘాల అసోసియేషన్ల సభ్యులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు స్వచ్ఛతా పనులు చేపట్టారు. గ్రౌండ్‌లో పెరిగిన గడ్డిని తొలగించారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు లక్కీ డ్రా

జహీరాబాద్ టౌన్: దసరా పండుగను పురస్కరించుకుని ఆర్టీసీ సంస్థ ప్రయాణికుల కోసం ప్రత్యేక లక్కీ డ్రా స్కీం నిర్వహిస్తుందని డిపో మేనేజర్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 6 వరకు ఆర్టీసీ సెమీడీలక్స్, సూపర్ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు తమ టిక్కెట్‌పై పేరు, ఫోన్ నంబర్ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన బాక్స్‌లో వేయాలన్నారు. అక్టోబర్ 8న లక్కీ డ్రా తీయనున్నట్లు చెప్పారు.

సంగారెడ్డి టౌన్ : దసరా పండగ సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగానే సూపర్ డీలక్స్, లగ్జరీలో ప్రయాణించే వారికి టిక్కెట్టు వెనకాల ఫోన్ నంబర్, పేరు రాసి కంట్రోల్ పాయింట్‌లో చేయాలన్నారు.

## సంక్షిప్త వార్తలు

◆ **ఆర్‌ఓగా ప్రభాకర్**



రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ ఆర్‌ఓగా ప్రభాకర్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సకాలంలో ఇంటి పనులు కట్టి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

◆ **హెచ్‌ఎం రామకృష్ణకు ఉత్తమ పురస్కారం**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని నిజాంపూర్ కాలనీ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ ఎక్స్‌లెన్సీ పురస్కారం అందుకున్నారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలకు గురువారం హైదరాబాద్లోని బిర్లా ప్లానిటోరియంలోని భాస్కర్ ఆడిటోరియంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, ఉన్నత విద్య వైస్ చైర్మన్ ఎటుకుల పురుషోత్తం, తెలుగు సినిమా ఆర్టిస్టులు కారుమంచి రఘు, శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు.

◆ **నాటు సారా స్వాధీనం**

జహీరాబాద్ టౌన్: నాటు సారా తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. కర్నాటక రాష్ట్రానికి చెందిన పాండు చవాన్ మోటార్‌బైక్‌పై నాటు సారా తీసుకుని జహీరాబాద్‌కు వస్తున్నాడు. గురువారం మొగుడంపల్లి మండలం జాడిమల్కాపూర్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న 9 లీటర్ల సారా, బైక్‌ను సీజ్ చేశారు.

◆ **తుల్జాపూర్‌కు భక్తుల పాదయాత్ర**

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణం నుంచి భక్తులు మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానీ మాత ఆలయానికి పాదయాత్ర ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ బృందం సభ్యులు పట్టణంలోని భవానీ మాత ఆలయం నుంచి పాదయాత్రను ప్రారంభించారు. పట్టణంతో పాటు పలు గ్రామాల నుంచి భక్తులు బృందాలుగా ఏర్పడి పాదయాత్రగా రోజుకు 40 కిలో మీటర్ చొప్పున పాదయాత్ర చేసి తుల్జాపూర్‌కు చేరుకుంటారు.

◆ **ఘనంగా దీన్‌దయాళ్ జయంతి వేడుకలు**



సదాశివపేట(సంగారెడ్డి): బీజేపీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు పండిత్ దీన్‌దయాళ్ జయంతి వేడుకలు గురువారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దీనదయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ నాయకులు శ్రీనివాస్, సతీశ్, శ్రీశైలం, శివలింగం, భవానిప్రసాద్, శ్రీకాంత్ ,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **బురద రోడ్లతో అగచాట్లు**

సంగారెడ్డి టౌన్: మండలంలోని పసల్వాది డబుల్ బెడ్రూం కాలనీల్లో రోడ్లు అధ్వానంగా మారాయి. రోడ్లు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నామని, వాహనాలు బురదలో ఇరుక్కుంటున్నాయని తెలిపారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని వాపోయారు. వర్షాలు పడినప్పుడు రోడ్లపైకి రావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్లు వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

◆ **ప్రత్యేక పూజలు**

జోగిపేట(అందోల్): స్నేహ, సిరి, మాత యూత్ ఆధ్వర్యంలో జోగిపేట పబ్బతి హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన దుర్గాభవాని విగ్రహం వద్ద గురువారం మాజీ ఎంపీ బీబీ పాటిల్ హాజరై ప్రత్యే పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు పులుగు గోపాల్, ముద్దుకృష్ణ, గాజుల అనిల్, డిబి. సతీష్, జగదీశ్, మహేశ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

◆ **నేడు మెగా పేరెంట్స్ మీటింగ్**

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియెట్ అధికారుల ఆదేశాల మేరకు ఉ.10.30 గంటలకు స్థానిక కళాశాలలో పీటీసీ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, విద్య, ఎఫ్‌ఆర్‌ఎస్ విధానం, ఉత్తమ ఫలితాలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు చెప్పారు.